శ్రీకృష్ణ శతకము

13382

శ్రీరస్తు.

శ్రీకృష్ణ శతకము

ఏ కే పా ి స

శ్రీరామ శతక కర్త ఏనుగు తమ్మిరాజు కవిగారి
తావేశ్వరము.

1000 ప్రతులు

విశాడస్ ముద్రాశాల:—రాజమహేంద్రి.
1924.

వెల:—భక్తి

శ్రీకృష్ణశతకము.

ఏకపాస.

క. శ్రీరామ నామతారక
మేరీశా నుతించెదమున్ను నిష్టాప్తికినా
గౌరీమనోజ్ఞ భాస్కరు
నారాధించెదఁ బ్రదిశుద్ధననిశముఁగృష్ణా

క. గౌరీశుఁగొల్చి పిమ్మట
భారతవంశక్రమంబుఁ బ్రస్తుతిఁజేయన్
నేరిచినకొలఁదిఁ దెల్పెదఁ
గూరిమిఁదప్పున్నఁ బోరివఁగోరదఁగృష్ణా. 2

క. భరతావనిఁ జన్మించినఁ
దురితంబులుపాయుఁ బుణ్యధుర్యుండగుచున్
నిరతంబుఁ విష్ణుసేవా
పరతంత్రుఁడగుచుఁ మిగులఁ భాసిలుఁగృష్ణా. 3

క. భరతాంబకుఁ బ్రభవించిన
నరు లక్షలకళావిశేష నానాధర్మో
ద్ధారులగుచుఁ భరతసుతులనఁ
నిరతముఁ వన్నెయునువాసిఁ నిల్తురుగృష్ణా. 4

క. భరతాన్వవాయప్రభవులు
పరతత్వార్థప్రభావ ప్రతిపాదకులై
ధరఁ " సత్యంవదధర్మం
చర" యనిబోధింతు రఖిలజనులకుఁ గృష్ణా. 5

క. భారతపుత్రులు సద్గుణ
చారిత్రులు సకలకార్యసాహసులు యశో
ధీరులు, శూరులు, విమలా
కారులు, కరుణాస్వరూప కలితులుకృష్ణా. 6

క. భారతముఁ జదువకుండఁగ
నేరిచినకవిత్వమెల్లఁ నీరసమగుటన్
భారతముఁజదివి పిమ్మటఁ
ధీరులుచెప్పెదరుకవితఁ ధీధృతిఁగృష్ణా. 7

క. భారతరచనాధుర్యులు
పారసభవతుల్యులగుటఁ సకలజగములన్
భారతము లోకపూజ్యము
భారతకవిమండలికిఁ బ్రమాణముకృష్ణా. 8

క. సారంబగుసత్కవితా
ధారసుధారసముఁబుదులఁ దనుపఁగలేకన్
క్రూరులుకు [illegible] లుకవితా
చోరత్వముఁ జేతురకట చోద్యముకృష్ణా. 9

భూరమణుఁడౌటఁ రాజును
భూరమణుండనుచుఁ గరము పూజింతురు త
ద్గౌరవము లేకపోయిన
రౌరవనరకములపాలు రాజులుకృష్ణా. 10

క. ధరనెల్లఁ జీవకోటికిఁ
ధరణీపతితల్లి, తండ్రి తగఁగురువగుటన్
ధరణీపతివాక్యంబా
చరణీయ మవశ్యమండ్రు సరసులుకృష్ణా. 11

క. నరపతి ధర్మముఁదప్పినఁ
నరులక్రమదోష భూషణవ్రతులైనన్
గఱువేలఁ గల్గకుండును?
గొఱులేలఁ జనింపకుండుఁ గొబ్బునకృష్ణా. 12

క. ధరపతి దుర్మార్గుండై
పరిపాలించెడువిధంబుఁ బరికింపనియా
నరుల నసాధారణ వా
నరులని చెప్పంగవచ్చునట శ్రీకృష్ణా. 13

క. శరణన్నఁ బగతునైనన్
ధరపతిరక్షింపకున్న తద్దురితమునన్
మరణాసన్నము ప్రభునకుఁ
శరణ్యమూరాశమనుపురము జనులకుఁగృష్ణా. 14

క. పేరుప్రతిష్ఠలుదెచ్చెడు
భూరమణునిఁగొల్వ భుక్తిముక్తులుగల్గున్
ఊరును బేరును లేని ధ
రారమణునిఁగొల్వ నేమిలాభము? కృష్ణా. 15

క. భూరమణుఁ డెల్లవేళలఁ
గ్రూరాత్ములతుఁ జనవు గొంకక నీయన్
గోరంతలు కొండంతలు
గాఁ దూఁపినొనర్చి కొంపఁగాల్తురు కృష్ణా. 16

క. భూరమణుఁ డేలురాజ్యము
దారుణపాపాభిధాన ధామంబైనన్
సూరులు జీవచ్ఛవములు
క్రూరులు మృతజీవులౌర గోపాకృష్ణా. 17

క. ధరణీపతి ధర్మంబును
సురుచిరముగఁ బ్రోవలేనిచోఁ "రాజ్యాంతే
నరకం ధ్రువమ్మ"టంచును
బరమజ్ఞానులువచించు పల్కులుకృష్ణా. 18

క. పురుషులలోపల నుత్తమ
పురుషులుగన్పింతు రెల్లభూములయందున్
పరుషములు పల్కకుండఁగ
సరళమ్ములు వీడకుండఁ సత్యముకృష్ణా. 19

క. పురుషుం డార్జింపఁదగిన
పురుషార్థము లవ్విగలవు పూజ్యములగుచున్
పురుషార్థుడయ్యుఁ వానిని
మెరుగక నటియించువాడు హీనుడుకృష్ణా. 20

క. చిరకాల జీవనంబునఁ
నరుడేలఁయశంబుగాంచుఁ నానాగతులన్
వరకీర్తి యంతసులభమె?
వరియించుటకతని నెట్టివార్తలుకృష్ణా. 21

క. నరజన్మ మెత్తినందుకు
కరుణారసమొందు హృదయకమలమునందున్
గురుతించి జీవకోటినిఁ
బరికించుట భావ్యమండ్రు ప్రాజ్ఞులుకృష్ణా. 22

క. పరులకుఁబెట్టరు కుడువరు
సిరిఁదాచెదరేమిబుద్ధి చెడిపోకుండన్
పెరతేనె తేనటీగలు
తెరవరుల కొసంగు తెరఁగు తెలియరుకృష్ణా. 23

క. దీరుఁడపారంబగు సం
సారంబుఁ భరించెనేనిఁ శాంతముతోడన్
నీరజపత్రగతంబగు
నీరంబట్టులఁ మెలఁగుఁ నిత్యముఁగృష్ణా. 24

నరుఁడజ్ఞానవశంబునఁ
మరణింతునటంచుఁ భయము మదిపెనవేయన్
పరిరోదనంబుఁసల్పెడుఁ
బరిరోదన మొందఁడెపుడు ప్రాజ్ఞుఁడుకృష్ణా. 25

మరణంబు మరణమంచును
వరు లధికభయంబుగదురఁ నానాగతులన్
పరుగిడెద రేమిపాపము
పరుగిడినఁ భయంబువిడునె పతితులఁగృష్ణా. 26

మరణించుట జన్మించుట
పరమాద్భుత ప్రకృతిచర్యఁ బరికింపఁదగున్
బరికించి మోక్షలక్ష్మి
చరణములు పరిగ్రహింప చతురతకృష్ణా. 27

మరణంబుఁ గన్నపిమ్మట
నరుడాస్వర్గాదిభోగ నానాసుఖముల్
పరికించుననుటదబ్బర
పరికించుట బ్రతికియున్న భాగ్యముకృష్ణా. 28

మరణాపన్నుఁడు సిదగు
చరణములాసించి శరణుశరణనివేడన్
మరణార్తిఁ దీర్చిపోవఁగఁ
నరగునఁ బ్రత్యక్షమగుట సత్యముకృష్ణా. 29

క. ఏరీతినైనఁ మృత్యువు
బారింపబడిపోవుటరయఁ వాస్తవమగుటన్
‘‘ఎవరికిఁవారే యమునా
తీరే’యను ధీరసూక్తి తిరమగుఁగృష్ణా 30

క. నీరనో నింగినో నేలనో
దారుణ మృత్యువులభించుఁ దప్పకనపుడా
బారింబడి ధ్యానింతునె?
మీరూపమ్మిపుడు ప్రోవుమీననుఁగృష్ణా 31

క. ఏరికిఁ దోచినమార్గము
వారికినచ్చుటఁ విశేషమై భవమనుచున్
ధీరులు సూపినమార్గముఁ
గ్రూరులు కనెత్తిచూడఁగోరరుకృష్ణా. 32

క. శ్రీరామ నామతారక
సారామృతపానమత్త స్వాంతుడగు త
ద్ధీరుండు జననమరణ
క్రూరరుజా ఘోరభీతిఁ గోరడుకృష్ణా. 33

క. నీరాజనీతిఁభూతియుఁ
నీరాజద్భక్తియుక్తి నిరుపమశక్తిన్
ఏరాజ
ఏరాజు

క. సారసభవాదులైనను
బ్రారబ్ధముఁదాటలేరు బహువిధగతులన్
గ్రూరుండఁ జడుడఁ శఠుడను
నేరీతిఁదరింపనేర్తు నెఱుగనుగృష్ణా. 35

క. సారోదక బలమునఁగా
సారంబులఁ బెరుగుసారసంబులఁ ద్రుంపన్
వారణము పోవు తెఱగునఁ
గ్రూరులఁ మారణమొనర్పఁ గోరుము కృష్ణా. 36

క. పేరున్నమాత్రనీఁచుడు
ధీరునిగతిఁ నెలఁగఁగలఁడె దివ్యస్ఫూర్తిన్
గాఁజెనుముపోతుబ్రతికిన
వారణ మట్లుపచరింపఁవశమే? కృష్ణా. 37

క. కారణములేనివైరము
ధీరులపైఁజూపి వారిధీధనమెల్లన్
జోరత్వమునఁ హరించుట
క్రూరులకిది సహజగుణము గోపాకృష్ణా. 38

క. వీరులలోఁ వీరుండవు
భూరమణులలోనఁ మేటిభూరమణుఁడవున్
శూరులఁ శూరుండవునై
పౌరుషకీర్తులు గడించిఁ బ్రబలితికృష్ణా. 39

క. పరమజ్ఞానంబొసగెడు
గురునకుఁ సాష్టాంగమిడని క్రూరాత్ముండా
సిరిరాఁ మోకాలొడ్డెడు
నరునిగతిఁ జింతఁగాంచునట శ్రీకృష్ణా. 40

క. పురుషప్రయత్నమున కా
పరాత్పరు డనుగ్రహింపఁ ఫలియించుఁ వెసన్
పురుషుం డద్దియొనర్పక
పరమేశ్వరుఁడెట్లొసంగుఁ ఫలములుకృష్ణా. 41

క. వీరుఁడు రణమునఁ బారినఁ
బాఱుఁడు క్రోధంబుఁగనినఁ ప్రభువన్యాయం
బేరినఁ గ్రూరాత్మకులై
చేరుదు రాశమనపురము సిద్ధముకృష్ణా. 42

క. దురితాత్ములగు మనుష్యులఁ
బరికించినఁ బాపమగుటఁ బండితవర్యుల్
దరిఁజేరనివ్వకుందురు
దరిఁజూపఁగనైనరారు తథ్యముకృష్ణా. 43

క. నరుఁడెన్నిసద్గుణంబులఁ
బరగినలోభంబొకండు ప్రబలినమాత్రన్
చిరఁజీవిరీతిఁబ్రతికెడు
చిరఁజీవి యటంద్రువానిఁ సిద్ధముకృష్ణా. 44

క. దూరుదురా భగవంతుని
క్రూరులు తమపాట్లకోరికఁ దుష్టింభరులై
నారోపసగువాడుపోయడె
నీరనుధీరోక్తి తెలియనేరరు కృష్ణా. 45

క. ఘోరమగు మృత్యుదంష్ట్రలఁ
జేరిక్రశించినను గాని చెన్నటియొకగళ్
నేరక కన్నులుగానక
నారీమణి పొందుగోరునట శ్రీకృష్ణా. 46

క. శ్రీరమణ మీకుమారుడు
మారుండట పాంథలోకమారకుఁడట దు
ర్వారుఁడట యిట్టిచిత్రము
లేరును బరికింపరట మహీపతి కృష్ణా. 47

క. మారుఁడు క్రూరుఁడు శుకపిక
వారము దుర్వారమకట వాసంతికఝర్
భారంబు తాళఁజాలునె
నారీమణి రాధ జీవనమ్ములఁ కృష్ణా. 48

క. ఏరైనఁ గారవార్థము
సారెకుఁ సారెకును బిల్వఁ జయ్యనఁ బోవర్
గారవముగాని పిలువని
పేరంటములొప్పుటేమి శ్రీరమణ కృష్ణా. 49

క. గౌరవమునొసఁగి పిమ్మట
గౌరవమది త్రెంచుకొనుట ఘనలక్షణమా
గౌరవము లేక నిచ్చిన
గౌరవమది మంటఁగల్పఁ ఘనమే? కృష్ణా. 50

క. క్రూరతఁ దుష్టచతుష్టయ
మారణమునఁ బాండుపౌత్రు నభిమన్యుఁ వెసన్
మారణముఁ జేయ నెఱిఁగియుఁ
గారణ మెఱిగింప వెట్టిఘనుఁడవు కృష్ణా. 51

క. క్రూరుండొక్కఁడు ధీరునిఁ
మారణ మొనరింపఁ దిరుగుమరు గెరిగింపన్
వారించువారు లేరో
వారించుక తెల్వి లేనివారో కృష్ణా. 52

క. ప్రారబ్ధకర్మ మాత్రము
దారుణబల తీవ్రమైనఁ దప్పించుకొనన్?
సారససంభవుఁడైనను
నేరండె నేఁ బాధ్యుఁడవుడు నిక్కము కృష్ణా. 53

క. పరులెఱుఁగరనుచుఁ దుష్టుడు
పరునొక్కనిఁ నణుక బూనున ఘుబద్ధుండై
పరులెఱుఁగరె? తనకంటెను
బరమే భూతాదిసాక్షివర్గము కృష్ణా. 54

క. క్రూరులు పెఱుగుట, సూరులు
భీరువులై పేరులేక విరుగుటయుఁ మహా
భారంబటంచుఁ ధారుణి
గోరూపిణి నిన్నుఁజూచు కోరికకృష్ణా. 55

క. ఈరీతిఁ జూడఁవచ్చిన
ధారుణికిగని యభయమిచ్చి, తద్భారాగ్నిన్
మారణముఁ జేయఁనేర్పునఁ
గారణ మొందూహఁజేయఁ గడగితికృష్ణా. 56

క. ధరణీభారముబాపుట
పరమావశ్యంబటంచుఁ వసుదేవునకున్
బరమాత్మ! కృష్ణనామక
వరసూనుఁడవైతి వద్దిభాగ్యముకృష్ణా. 57

క. ఈరీతిఁ నీవుబుట్టుట
క్రూరుఁడు కంసుండువిన్నఁ గూల్చునటంచున్
ఆరాత్రినె వసుదేవుఁడు
చేరెను వ్రేపల్లెనిన్నుఁ చేకొనికృష్ణా. 58

క. ఏరు సహాయ్యములేరని
నేరక పోఁబోవుచున్న నేఁడడ్డంబై
దారిచ్చెనంట చిత్రము
దారివ్వరె నిన్నుఁగన్నతండ్రికిఁ గృష్ణా. 59

క. ఆరాత్రివేళ నందుని
నారీమణి జేర్చి నిన్ను నటపైనాతం
డారామకూతు చేకొని
ధీరుండై పోయెఁ జెఱకు దివ్యముకృష్ణా. 60

క. ఏరికిఁగల్గనిభాగ్యం
బీరీతిఁలభించెఁ గొల్లకేమందుఁ భళీ
వారెట్టి పుణ్యమూర్తులొ
వారెట్టి తపఃప్రభావభవ్యులొ కృష్ణా. 61

క. మారునాడు లేచి నందుని
తరుణీమణిగాంచి యిద్ది దైవవిలాసం
బరయంగఁ మనకుఁశుభమని
పరివారలతోడఁజెప్పెఁ జయ్యనకృష్ణా. 62

క. శ్రీరమ్యాకారంబునఁ
భూరి ప్రాభవమొసంగు పుత్రునిఁగాంచన్
జేరి యశోదానందులు
కూరిమిఁ గొనియాడిరపుడు కొడుకునకృష్ణా. 63

క. అరితిఁ బాలభాస్కరు
తీరైదీపించువానిఁ దివ్యాకారున్
జేరి యశోదానందులు
కూరిమిఁ గొనియాడిరపుడు కొడుకునకృష్ణా. 64

క. ఏరును జేయని సుకృతం
బీరీతిఁ లభించెఁ మాకు నిట్లనిపుత్రుఁ
జేరి యశోదానందులు
గూరిమిఁ ముద్దాడిరపుడు కొడుకును కృష్ణా. 65

క. ఈరీతిఁ తల్లిదండ్రులు
గూరిమిఁ ముద్దాడుచున్న గోపిక లెల్లన్
జేరంగఁ వచ్చి మిమ్మున
పారశుభాకారుఁగాంచి పాడిరి కృష్ణా. 66

క. హారతిఁ గైకొన వేమొకొ
మారాసుకుమార మారమాహృచ్చోరా
మారాకారాయని వే
మారా సుకుమారుఁలుగూర్చి మగువలు కృష్ణా. 67

క. ఈరీతిఁ గొల్లలెల్లరు
గారవమునఁ బెఱుగుబాలుఁగాంచి భజింపన్
వారీతిబడక నిరతముఁ
గారవమునఁ బెరుగుబాలుగాంచిరి కృష్ణా. 68

క. మీరిట్లుద్భవమొందుట
క్రూరుఁడు కంసుడెరింగి కుచ్చితబుద్ధిన్
శూరులఁ బూతన మొదలగు
చారులఁ నినుగూల్పఁబంపె జయ్యనఁ గృష్ణా. 69

క. ఆ కేండ్లప్రాయంబు నే
వారినిఁవధియించి పిదప వారికిఁ ప్రభువౌ
క్రూరుఁడగు కంసరాజును
మారణ మొనరించినావు మాయురె కృష్ణా. 70

క. ఈరీతిఁ దల్లిదండ్రుల
కారూఢ ముదంబుఁగూర్చి అలగోపికలన్
జేరుచుఁ గంతులు వైచుచుఁ
గేరుచుఁగాచెదవు మివులఁ గ్రేపులఁగృష్ణా. 71

క. నీరూపము నీ తేజము
నీరేజభవాండ మెల్లఁ నిండి వెలుంగన్
మారుని బారికినోర్వని
నీరజదళాక్షులపుడు నిన్గనఁగృష్ణా. 72

క. మీ రేలఁ జింతపొందెద
రీ రేలఁ నిరంతరంబు నిటఁవిహరింపన్
మీరతిసౌఖ్యముఁబొందఁగ
గోరికలీడేరు ననెదుకొంటెవు కృష్ణా. 73

క. ఈరీతిఁ నర్మభాషల
నారామలమాటక్రీడ నలరింపగ నీ
వారాటము చేసెదవట
పోరాటముచేసెదవట పోలునెకృష్ణా. 74

క. మీరిట్లుఁ జేయఁ గొల్లలు
కూరిమితోఁ మందలింపఁ గోరియశోదన్
జీరితమ నుపుత్త్రుండిటు
నేరచె నేమందుమంద్రు నిక్కముకృష్ణా. 75

క. వారిట్లుచెప్పఁ దల్లి కు
మారునిఁ జేరంగఁబిల్చి మాధవ నీకీ
తీరేరుచెప్పినారని
తీరుగతిన్ మందలించుఁ దివ్యముకృష్ణా. 76

క. ఈరీతిఁ బెంచునందుని
నారీమణికపుడు నోటఁ నానాజగదా,
ధారమగు నీస్వరూపము
దారతఁజూపించినావు దద్దయుఁగృష్ణా, 77

క. నారీమణి యారూపం
బారసినిచ్చేష్టయగుచు నమ్మహితాత్మన్
యీరీతిఁ స్తుతియించెను
యీరీతిఁభజించెఁ మిగుల నింపుగఁకృష్ణా. 78

క. శ్రీరమణనీవు మాన్యా
కారంబున నవతరించు కారణమది భూ
భారంబుఁదీర్పఁ గ్రూరులఁ
మారణమొనరించు తెరఁగు మఱిఁగిదికృష్ణా. 79

క. ఏరీ భూతములైదును
దారతఁసృష్టించునట్టి దైవము మాకీ
తీరునఁ బొడసూపుటఁ మా
భూరిప్రాభవము గాదెఁ పుణ్యా కృష్ణా. 80

క. ఏరీతి నెన్నిజన్మలఁ
నీరూపముఁ జూడలేరు నిక్కపుదైవం
బీరీతిఁ మాకుఁగల్గుట
భూరితపోబలము గాదె పుణ్యా కృష్ణా. 81

క. వరములు, రిపులోకవి భీ
కరములు, సంపత్కరములు, కరమామోదా
కరములు, లక్ష్మీకరములు
హరినీకరములు మహోఘహారములు కృష్ణా 82

క. చరణములు, భక్తలోకా
భరణంబులు సాధుపురుష భయహారణంబుల్
పరిపంథి భీకరణములు
హరినీచరణములు దురితహారములు కృష్ణా. 83

క. మారంగఁటనుచుఁ నిన్మన
మారంగడుఁ గొల్చుభక్తిమార్గము క్రూరుల్
గోరంబోలరుగదనీ
గోరంభోలుదురె దైవకోటులు కృష్ణా. 84

క. ఈరీతిఁ సన్నుతించిన
నారూపంబుపహరించి యటపైఁ బాలుం
డారామఁ జేరవచ్చినఁ
గూరిమిఁ ముద్దాడెఁ దనదు కొడుకని కృష్ణా. 85

క. శారద చంద్రజ్యోత్స్నలఁ
సారెకుఁ సారెకునుబిల్చి సారసముఖులన్
గూరిమిఁ రాసక్రీడలు
గోరెదవట నీకుఁదగునె? గోపా కృష్ణా. 86

క. తరుణులు జలకములాడెడు
తఱిఁ జీరలుదొంగిలించి తీరుమధ్యమునన్
గుఱుతింపకుండఁ గూర్చుని
తరుణుల మఱుఁగెఱిఁగినావు ధర్మమె కృష్ణా. 87

క. ఈరీతిఁ శైశవము శృం
గారంబుగఁ నడపుచుండి కడకొకగురినిన్
జేరికల విద్యలెల్లను
నేరిచితివి నిన్నుఁబోలి నేరరు కృష్ణా. 8

క. ఆరీతిఁ సకలవిద్యలు
నేరిచి మా రామ రుక్మిణీమణికన్యన్
మీరు వివాహంబాడిరి
భూరిప్రాభవము మెరయఁ భూమినిఁ కృష్ణా. 8

క. మారామను బెండ్లాడిన
వారములోపల నె మిమ్ము వలచినవారై
వారిజనేత్రలు వచ్చిరి
కూరిమిఁ బదియారువేలు గొబ్బునఁ గృష్ణా. 90

క ధరఁనొక్కతెఁ బెండ్లాడిన
సరగునఁ భరియింపఁలేరు సంసారంబున్
హరియెట్లు పెండ్లియాడితి
తరుణులఁ బదియారువేలఁ దండ్రీ కృష్ణా. 91

క. మీరిట్లు చేయుకార్యము
లీరేడు జగంబులందు నెపుడుస్మరింపన్
సూరులు లక్షలు గలనవి
నేరుచునే నన్నుఁబోలు నీచుఁడు కృష్ణా. 92

క. నేరిచియో నేరకయో
మీరీతి వచించినాఁడ మిక్కిలిప్రేమన్
మీరరయఁ నాదువిన్నప
సా ాంశము నన్నుఁబ్రోచు సమయము కృష్ణా. 93

క. నరనారాయణు లిర్వురు
పరమ తపోధనులు ధర్మమార్గాన్వితులై
భరతావనిఁ జన్మించుట
భరతాన్వయ మఖిల ‥ క భవ్యము కృష్ణా. 94

క. కౌరవులును బాండవులును
దారుణ రణమాచరించు తరుణంబునఁ ద
త్కౌరవులఁ వీడి పాండవ
[illegible]గులకిప్పించితివఁట విజయము కృష్ణా 95

క. భారతరణమునఁ బార్థుని
తేరుఁగడుపజాలునట్టి ధీరులు లేమిన్
సారథివైతివి భళినీ
సారథ్యము చిత్రమయ్యెఁ జగమునఁ గృష్ణా. 96

క. ఎఱుఁగక చేసిన పాపం
బెఱిఁగి యనుభవింపవలయు నియ్యది నిక్కం
బెరుగరు నరులని పల్మరు
నెఱిఁగింపవె నరునకప్పుడెంతయు కృష్ణా. 97

క. ఈరీతిఁ దమచరిత్రము
ధీరులు నుతియింపఁజెప్పితిని దప్పున్నన్
గూరిమిఁ క్షమియింపఁగఁ న
న్నేరీతిఁ భరించువాడ వెఱుఁగను కృష్ణా. 98

క. పరమోపకార చతురత
పరహితుఁడు గ్రహించునట్లు పతితుఁడెరుగునే?
ధరణీభారము శేషుం
డెరిగినగతిఁ బురదపాము లెరుఁగునె? కృష్ణా 99

క. పరహితముఁ గోరువారికిఁ
పరమేశ్వరుఁడే సహాయపడు నిక్కంబుగ
పరమార్థ కార్యసంతా
పరహితులనొసఁగి బ్రోవఁ భవ్యా కృష్ణా. 100

క. ధరలోఁ గొందర హింసా
పరమోధర్మాయటన్న వచనామృతముల్
గురిపించి చిట్టచివరకుఁ
గఱపింతురసూయ వృశ్చికములను కృష్ణా 101

క. దరహాసచంద్రికలు సుం
దర వదనాబ్జంబులందుఁ నాట్యంబాడఁగ
సరసులగతిఁ నటియించుచుఁ
సరసులఁబాధింత్రు పాపజాతులు కృష్ణా. 102

క. అర చేతఁ మాధురమకరం
ద రసఁబొక యింతఁబోసి దాహముదీర్పక
కిరమూఁటముఁ జూపింతురు
ఖలజాతి పవిత్రజన ముఖములకుఁ కృష్ణా. 1 3

క. నరకద్వారము మాయా
కరమార్గముఁ దోషపోషకశేతమాఁ సంసా
ర రుజాసంతాపము ఛీ
తరుఁణీయంత్రంబు పుణ్యదళితము కృష్ణా. 104

క. పరలోకమార్గవిఘ్నము
పరమాఘ సమూహా కూపపతనము సన్మా
ర్గరతధ్వంసము గావునఁ
పరకాంతా విహారణంబు పాపము కృష్ణా. 105

క. దురితాభివృద్ధి కతమునఁ
నరకము, నరకంబువలనఁ నానాపుణ్యా
స్ఫురణధ్వంసముగావునఁ
పరకాంతా విహారణంబు పాపము కృష్ణా. 106

క. దురితస్ఫురణ మకీర్త్యా
భరణము చింతాదురంత పాలితన వ్యా
పరణము, మరణము గావున
పరకాంతా విహారణంబు పాపము కృష్ణా. 107

క. పరమాయు క్షీణంబును
స్థిరచిత్తవినాశకంబు ధీమాంద్యంబుఁగా
మరణాసన్నము గావునఁ
పరకాంతా విహారణంబు పాపము కృష్ణా. 108

క. నిరతాన్నదాన సుకృతము
ధరగోవిద్యావిధాన దానములును త
ద్దురితము నడఁపవు గావునఁ
పరకాంతా విహారణంబు పాపము కృష్ణా. 109

క. పరవిద్యలెన్ని నేర్చిన
పరమార్థంబరయఁగలడె పండితుడైనన్
దురితాంధకార బద్ధుఁడు
పరతత్వంబెట్లెఱుంగుఁ బల్కుము కృష్ణా. 1

క. పరదూషణ దోషంబునఁ
పరమాఘము సంగ్రహించి పాపాత్ముండై
పరలోకమార్గ భంగము
పరమావశ్యకము గాగఁ బడయును కృష్ణా. 1

క. ధరణీదేవులు, రాజులు,
వరవైశ్యులు, శూద్రవరులు, ప్రతిభాన్వితులై
ధరఁ హిందూమత కల్పక
తరువును రక్షింత్రుగాక తండ్రీ కృష్ణా. 1

క. ఏరీతినైనఁ ధర్మ
ప్రారంభముఁ జేయఁలేము బహుధనమైనన్
ధారాళముగఁ గడింపను
మారీతిఁ దలంపఁ కుజనమార్గము కృష్ణా.

క. ఏరీతినైనఁ సాధులఁ
జేరము తద్బోధవినము చిత్తవికారం
బారపము చిల్లిగవ్వకుఁ
మారము మావృత్తి కుజనమార్గము కృష్ణా.

క. నూరన్న శోల్కిఁ గవితా
సారముగురిపించి రాజచంద్రులఁ గొల్వ౯
నేరమిక పూర్వికైనను
మారము మావృత్తి కుజనమార్గము కృష్ణా. 115

క. ఏరిని లేదని వేడము
పూరికిఁ గొఱగానివారిఁ భూషింపము మా
తీరు ఋజమార్గసార వి
చారము తద్వారితులకుఁ జంకము కృష్ణా. 116

క. దురితము సేయు ా రము
నిరతము నినుఁ భజంచేయఁ నేరము దుర్మా
ర్గ రతుంము ధర్మమార్గము
మరతుము మావృత్తి కుజనమార్గము కృష్ణా. 117

క. వారికిఁ వీరికిఁ బలెమే
మేరిని యాచింపబోము నృపులైన సదా
చారము మీరిన నోర్వము
సారన్యాయంబుఁ దెల్పఁ జంకము కృష్ణా. 118

క. మీరీతిఁ దెలియ నేరము
మారీతిఁ వచింపలేము మామార్గము సం
సారగాఢహానిబద్ధా
ఘోరకార్యము విశేష కుటిలము కృష్ణా. 119

క. మీరీతిఁ దెలియనేరక
కూర్మిగలు బహుగతులుమిమ్ముఁ గొల్చెదువారై
జారత్వము చోరత్వం
బారోపింతురు యధార్థ మారయరు కృష్ణా. 120

క చారలఁగొల్చెడు కన్నులు
సారసమునుఁగోలు ముఖము చాంపేయంబున్
గేరెడు నాసికనమరెడు
నీరూపముఁ జూపుమిపుడు నిక్కము కృష్ణా. 121

క. ధరసింహాసనమభ్రము
వరఛత్రము దివ్యులెల్లఁ వందిగణంబౌ
సిరిభార్యామణిగాఁనీ
పరివారులు లేక జగముఁ సాకుము కృష్ణా. 122

క. శ్రీరామ కృష్ణ శతకము
ధీరతఁ రచించినాడ నేక ప్రాసన్
మీరరసి వీనిదోషము
లారూఢిఁ క్షమింపవలయు ననిశము కృష్ణా. 123

క. ధారుణినెన్నుఁగు వంశో
ద్ధారుఁడగు బుచ్చిరాజు తనయుఁడుఁ కవితా
స్వారస్యామృత పానవి
హారపరా చారనయుఁడు సాకుము కృష్ణా. 124

శ్రీ

సీతారామశతకము

ఇది

చామర్లకోట భీమవరగ్రామకాపురస్థుఁడును
మండలేముల్ల వెంగయాఖ్యసుధీమణిపుత్రుండునగు
వెంకయాఖ్యునిచే రచియింపఁబడి
బ్రహ్మశ్రీ ఏలేశ్వరపు సుబ్రహ్మణ్యశాస్త్రుల
వారివలన సంపరిష్కరింపఁబడి

చామర్లకోట కాపురస్థులును శ్రీపరమేశ్వర
చరణారవిందమరందపానతుందిలేందిందిరాయ
మానమానసులునగు
గున్నాబత్తుల సుబ్బయ్యగారిచే
బ్రకటింపఁబడియె.

మొదటికూర్పు 500

కాకినాడ
కమలాముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె
1916